విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 06, మార్చి 2024

కరువు సాయం అందించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో వినతులు అందజేత

విశాలాంధ్ర-డోన్: కరువు మండలాలుగా ప్రకటించి, రైతులకు పంట నష్టపరిహారంఅందించాలని సీపీఐ, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎకరాకి రూ.30 వేలు, రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని మంగళవారం గ్రామ సచివాలయాల్లో మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ, సీపీఐ మండల కార్యదర్శి పులి శేఖర్, రైతు సంఘం నాయకులు సురేష్,మధులు కలసి ఉడుములపాడు.,కామగానిగుంట్ల, దేవరబండ గ్రామ సచివాలయంలో మెమో రాండం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఖరీఫ్‌లో తీవ్ర వర్షాబావ పరిస్థితుల వల్ల కరువు ఏర్పడిందన్నారు. జిల్లాలో 29 మండలాలు ఉండగా కేవలం 6 మండలాలను మాత్రమే కరువు మండలంగా ప్రకటించగా... ప్రకటించిన మండలాలకు ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదన్నారు. తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించిన మండలాలలో రైతులకు పంట నష్టపరిహారం కింద రూ.13వేలు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలన్నారు.

బనగానపల్లె : రైతులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని బనగానపల్లె రైతు సంఘం డిమాండ్ చేసింది. పట్టణంలోని గ్రామ సచివాలయం-2 లో సచివాలయం అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఛాన్స్ అంటూ రైతుల ప్రభుత్వమని చెప్పుకొని అధికారం చేపట్టి రైతులను పూర్తిగా విస్మరించి స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో ఉచిత విద్యుత్ దశలవారీగా ఎత్తివేసి ఆలోచన చేస్తున్నది ,భూ యాజమాన్యం హక్కు చట్టం వల్ల రైతులు తమ సొంత స్థిరాస్తులపై హక్కులు కోల్పోనున్నారని మరియు 2023 ఖరీఫ్ లో తీవ్ర తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు తీవ్రత జిల్లాలో 29 మండలాలు ఉండగా 19 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితి ఉండగా కేవలం ఆరు మండలాలే కరువు మండలాలుగా ప్రకటించారని కరువు మండలాలుగా ప్రకటించిన ఇంతవరకు నష్టపరిహారం విడుదల చేయలేని కల్తీ విత్తనాలు ఎరువు పురుగుల మందులు కల్తీ ల వల్ల రైతు నష్టపోతుంటే మూలిగే నక్క మీద తాటికాయలు పడ్డట్లు పకృతి వైపరీత్యాలతో రైతు కుదేల అవుతున్నాడు ఇవన్నీ తెలిసిన వ్యవసాయ అధికారులు ఏమి తెలియనట్లు రాజకీయ నాయకుల సేవలో తరిస్తున్నారు కావున రైతులకు వెంటనే న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్(బనగానపల్లె)రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి ,సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, చేతి వృత్తుల సంఘం నాయకుడు శివ నాగయ్య, మాబు సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ నాయకులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల: జగనన్న శాశ్వత భూ యాజమాన్య చట్టం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఎఐకెఎస్) ప్రధాన కార్యదర్శి సోమన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసి, కరువు మండలాలలో నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలి పెట్టుబడి సాయంగా ప్రతి రైతుకు ఎకరానికి 30వేల రూపాయలు ఇవ్వాలని నంద్యాల జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలోఎంఎస్ నగరంలో ఉన్న సచివాలయ ఇంచార్జ్ వసంత కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పుల్లయ్య, చంద్రశేఖర్ రెడ్డి, స్వాములు పాల్గొన్నారు.

జగన్ మోసగాడు.. దళిద్రుడు - కోట్ల జయ ప్రకాష్‌రెడ్డి

విశాలాంధ్ర - డోన్ : సీఎంజగన్ మోసగాడని.. దళిద్రుడని రాష్ట్రానికి శనీలా తయారయ్యాడని డోన్ టీడీపీ ఎమ్మెల్యేఅభ్యర్థి కోట్ల జయ ప్ర కాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం డోన్ మండల పరిధిలోని ఆవులదొడ్డి, తిమ్మాపురం, కమగా నీకుంట్ల,సొంపురంగ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. జనసేన నాయకులు ఆల మోహన్‌రెడ్డి అధ్యక్షతన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి అవకాశం ఇస్తే రాష్ట్ర అభివృద్ధి పథం లో నడిపిస్తా అని మాట చెప్తే...ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నమ్మి జగన్ సీఎం చేస్తే...రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని మండి పడ్డారు.డోన్‌లో రెండుసార్లుఎమ్మెల్యేగా గెలిచిప్రస్తుత మంత్రి గా ఉన్న బుగ్గన రాజారెడ్డి మాపై విమర్శ చేయడం తగ దన్నారు.మాకుటుంబం గతంలోని సీఎంగా, కేంద్ర మంత్రు లుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నోపదవులు చేశామన్నారు. రాజకీ యంలో ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా ప్రజ ల శ్రేయస్సు కొరకే పని చేసిన కుటుంబం మాదన్నారు. అయితే బుగ్గనఅధికారాన్ని అడ్డు పెట్టుకొని..మైనింగ్ వ్యాపా రులను భయపెట్టి దోచుకోలేదా అని ఆరోపించారు. బుగ్గన పాత రోడ్లమీద రోడ్డు వేసినంత మాత్రాన అభివృద్ధి కాద ని... రోడ్లు లేని కాలంలోనే మండలంలోని అన్ని గ్రామా లకు రోడ్లు వేసిన చరిత్ర కేఈ,కోట్ల కుటుంబాలకే దక్కిం దన్నారు. కోట్ల కుటుంబాలు ఎప్పుడు ఫ్యాక్షని ప్రోత్స హించ లేదని..అభివృద్ధికి బాటలు వేశాయన్నారు.గ్రామాల్లో సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా వెంకట నాయునిపల్లి రైల్వే బ్రిడ్జికి శాశ్వత పరి ష్కారమయ్యేలా రైల్వే అధికారులతో మాట్లాడతానన్నారు. మీకు అండగా ఉంటానని.. ఎవరు భయపడొద్దన్నారు. ఒక్కసారి డోన్ లో అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాను పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ను సీఎం గా చేసుకోవాల్సిన బాధ్యత ఆందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోట్రికే పనిరాజ్, రామకృష్ణ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్, టిడిపి నేతలు మద్రి రమణ, భాస్కర్ నాయుడు, భూమా నాగన్న, శ్రీనివాస్ యాదవ్, వెంకట్ నారాయణ గౌడ్, రంజిత్ కుమార్, వెంకటాపురం పెద్దయ్య, ధర్మారం సంజీవ, వలసల బాలుడు, రంగన్న, జనసేన నాయకులు బ్రహ్మం, మహేష్, అనిల్, పాల్గొన్నారు పాల్గొన్నారు.

కాణిపాక వరసిద్ధి వినాయక దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పణ

రావణ వాహనంపై శివపార్వతులు

విశాలాంధ్ర- శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదరోజు శ్రీ స్వామి అమ్మ వార్లు రావణ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మో త్సవాల భాగంగా ఉదయం ప్రత్యేక హెూమాలు చేప పారా యణాలు సాయంకాల పూజలు అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకరణ మండపంలో ప్రత్యేకంగా అలంకరింపజేయించి అలంకరణ పూజలను ఆలయ అర్చకవేద పండితులు శాస్త్రానుసారంగా నిర్వహిం చారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు గ్రామోత్సవంలో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన కళాకారుల విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పట్టు వస్త్రాలు సమర్పణ

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు కాణి పాకం శ్రీవరసిద్ధి వినాయక దేవ స్థానం తరపున ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఏ మోహన్ రెడ్డి ఈవో ఏ వెంకటేశు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమ ర్పించారు.మంగళవారం సాయం త్రం వరకు మాత్రమే శివ స్వాము లకు స్పర్శ దర్శనం ఉండటంతో అధికసంఖ్యలో శివ స్వాములు శ్రీశైలం చేరుకొని స్వామి అమ్మ వారి నిదర్శించుకుని తమ మొక్కు లు తీర్చుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు దేశ నలుమూల నుండి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలలానికి తరలివస్తున్నారు. మంగళవారం సుమారు 50 వేలకు మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లు దర్శించుకున్నారు.

ఏపీ స్కూలు ఆయాల ధర్నా విజయవంతం

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : ప్రభుత్వ పాఠశాలలో పని చేసే స్కూలు ఆయా స్వీపర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా డిఇఓ కార్యాలయం దగ్గర నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శివబాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివబాలకృష్ణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని, రాజకీయ వేధింపుల ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం సమాన పనికి సమాన వేతనం లేక కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయాల సంఖ్యను పెంచాలనే డిమాండ్ తో కార్మికులతో కలిసి కార్యాలయ ఎఓకు వినతి పత్రం ఇచ్చారు.

ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి. కుల్లాయి స్వామి, సులోచన, రాధా, మారెమ్మ, రాజేశ్వరి, వరలక్ష్మి, శ్యామల, సలీమా, సుబ్బమ్మ, ఎఐఎస్ఎఫ్ నాయకులు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జూటూరులో గడపగడపకు జగనన్న

విశాలాంధ్ర - పాములపాడు : జూటూరు, కోల్స్ అన్నదమ్ముల గ్రామంలో గడపగడపకు జగనన్న కార్యక్రమం మండల వైసీపీ అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నంది కొట్కూరు వైసీపీ అభ్యర్థి ధార సుధీర్ పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి ఎంతో పాటు పడుతు న్నాదని రాబోయే రోజుల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించి జగన్ ముఖ్యమంత్రి చేయాలని ఆయన తెలిపారు. జూటూరు సర్పంచు సావిత్రమ్మ, మండల వైసీపీ నాయకులు విజయసింహారెడ్డి, చౌడయ్య, మధుసూదన్‌రావు, వెంకటేశ్వరరెడ్డి బాలీశ్వర్,సర్పంచులు వరప్రసాద్, రామస్వామి, చంద్రారెడ్డి, నాయకులు ఉపేంద్ర, నరసింహులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండల కేంద్రంలో ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభంకానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి కేంద్రంలో అన్ని మౌలిక వసతుల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ వీర ప్రతాపరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్థానిక మోడల్ స్కూల్ ను పరీక్షా కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కేంద్రంలో హరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 40 మంది విద్యార్థులు, మాయలూరు 53, బోడెమ్మనూరు 35, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 34, ఏపీ మోడల్ స్కూల్ నుండి 66, కోయిలకుంట్ల మండలం గుళ్ళదుర్తి పాఠశాల నుండి 59 మందితో కలిపి మొత్తం 287 మంది విద్యార్థులు ప్రరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. కేంద్రానికి చీఫ్ అధికారిని శకుంతల, డిపార్ట్మెం టల్ అధికారిగా నాగరాజు, 18 మందిని పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లుగా నియమించడం జరిగిందని ఎంఈవో పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర -చాగలమర్రి : మండలం లోని ముత్యాల పాడు, గొడిగనూరు, శెట్టి వీడు, చిన్నవంగలి గ్రామా ల్లోని పలు పోలింగ్ కేంద్రా లు నంద్యాల ఆర్డీవవో మల్లి కార్జునరెడ్డి మంగళవారం పరిశీలించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు.ఈ కేంద్రాల వద్ద పోలింగ్ నాడు కేంద్ర సాయుధ బల గాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.కార్యక్రమంలో డిటి విజయ్ కుమార్, విఆర్‌ఓలు, సచి వాలయాల కార్యదర్శులు,బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

పురంధేశ్వరి నంద్యాలకు రాక

విశాలాంధ్ర - నంద్యాల: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నంద్యాలకు బుధవారం వస్తున్నట్లు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మధు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి 9 గంటలకు నంద్యాలలోని బిజెపి పార్లమెంట్ ఎన్నికల కార్యాలయానికి చేరుకుంటారన్నారు. కాసేపు కార్యకర్తలతో మాట్లాడి భారీ వాహన ర్యాలీగా సూరజ్‌గ్రాండ్ వరకు వుంటుం దన్నారు. మీడియా సమావేశం 11 గంటలకు ఉంటుంన్నారు. ఈ సమా వేశంలో 7 నియోజక వర్గాలకు చెందిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌లు, ముఖ్య నేతలతో విడి,విడిగా సమావేశం జరుగుతుందని అన్నారు. బిజెపి భవిషత్తు ప్రణాళిక, నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తారన్నారు.

ఉప్పలపాడు ఆరోగ్య కేంద్రంలో సుఖప్రసవాలు

విశాలాంధ్ర -అవుకు: ఉప్ప లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుఖప్రసవాలు చేస్తున్నట్లు ప్రాథమిక ఆరో గ్య కేంద్రం వైద్యులు డా. వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం ఉప్పలపా డుకు చెందిన నసీమున్ అనే మహిళ ప్రసవ వేదనతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు రాగా వైద్యులు డా.వినోద్ కుమార్, డా.యమున, డా. నవీన్‌లు వైద్యసిబ్బందితో సుఖ ప్రస వం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సుఖప్రసవాలు చేసేందుకు అన్ని వైద్య పరికరాలు మరియు సదుపాయాలు ఉన్నాయన్నారు. నసీమున్ అనే మహిళ ఆడ శిశువుకు జన్మనిచ్చింది, తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారన్నారు. సుఖప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నా యని కొండమీది గ్రామాల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాల న్నారు. ఏసమయంలోనైనా సుఖప్రసవాల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావచ్చని అన్నారు. ఇప్పటివరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎనిమిది సుఖప్రసవాలను చేశామనిన్నారు.

స్మార్ట్ మీటర్ బిగింపు ఆలోచనను రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం ఎంపీ డీవోకి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఏఐ కేఎస్ ఆధ్వర్యంలో తాలూకా కార్యదర్శి కె.వెంకట శివుడు సీపీఐ తాలూకా కార్య దర్శి టీ.ప్రతాప్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకొని ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించి స్మార్ట్ మీటర్లు అంటూ భూయాజమాన హక్కు చట్టాలను ఉల్లంఘించి స్మార్ట్ మీటర్ బిగింపు పేరుతో ఉచిత విద్యుత్ ను ఎత్తివేసి ఆలోచన చేస్తుంది కనుక దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఇందులో భాగంగా ప్రతి రైతుకీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి కరువు మండలాలుగా ప్రకటించిన వాటికి నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలి రైతులకు ఎకరాకు 15000 ఇవ్వాలని అన్నారు.ఏఐటీయూసీ నాయకులు లల్లు, ముత్తు. తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఇరువైపులా ప్రధాన రోడ్డుకు మరమ్మత్తులు

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇరువైపుల ఉన్న ప్రధాన రోడ్లు పాడయ్యా యని వాటిని పునరుద్ధరణ చేయాలని ఆర్టీసీ డీఎం జె.నాగేశ్వరరావు అభ్యర్థన మేరకు ప్రయాణికులు ఇ బ్బందులు పడకూడదని తక్షణమే నూతనంగా రో డ్డు నిర్మాణం చేపట్టే దిశగా మంగళవారం పట్టణ మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఆర్టీసీ డిఎం నాగేశ్వరావు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్, కురువ శ్రీను, ఉపేంద్ర రెడ్డి, కాంట్రాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, రైతు సంఘం బాబు, బ్రహ్మయ్య ఆచారి, హరిబాబు, వెంకటరెడ్డి తదీతరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పాలన

విశాలాంధ్ర-పాణ్యం: గ్రామాలలో అభివృద్ధి ధ్యే యంగా వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పాలన కొన సాగుతుందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తమ్మ రాజు పల్లె గ్రామంలో గ్రామ సచివాలయం,హెల్త్ సెం టర్, మద్దూరు గ్రామంలో గ్రామ సచివాలయం, సిసి రోడ్లు, నెరవాడలో గ్రామ సచివాలయం,రైతు భరోసా, సిసి రోడ్లను ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ఇచ్చిన మాట మేరకు నూటికి నూరు శాతం ప్రతి హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న ను గెలిపించుకున్నట్లయితే రాష్ట్రం అభివృద్ధి పథం లో నడుస్తుందన్నారు.సాధ్యం కానీ హామీలతో మినీ మేనిఫెస్టో పేరుతో చంద్రబాబు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు.ఎమ్మెల్యే కాటసాని దంపతులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఎంపీపీ హుస్సేన్‌బి, జడ్పిటిసి సరళమ్మ, పంచాయతీరాజ్ ఏఈ మహబూబ్ బాషా,వైసీపీ నాయకులు సూర్య నారాయణ రెడ్డి, మద్దూరు సర్పంచ్ ప్రదీప్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుమంత్ రెడ్డి,మహేంద్ర రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,వినోద్ రెడ్డి,జయ చంద్రారెడ్డి, వీరయ్య స్వామి,శేషారెడ్డి,తమ్మరాజు పల్లె సర్పంచ్ విజయ గౌరీ,ప్రతాప్ రెడ్డి,భూపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జాకీర్ భాష,చందమామ బాబు,గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించండి- జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర - నంద్యాల: రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సజావుగా, సమర్థవంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేం దుకు దఫ దఫాలుగా ఇస్తున్న శిక్షణ కార్యక్రమా ల్లో సంపూర్ణ అవగాహన పొంది ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా విజయవంతం చేయా లని జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్ట రేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, అసెంబ్లీ నియోజక వర్గాల మాస్టర్ ట్రైనర్లు, సెక్టోరియల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నంద్యాల ఆత్మకూరు డోన్ ఆర్డీవోలు తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను ఉల్లంఘించకుండా తు.చ తప్పక అమలువరుస్తూ రాబోయే ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ఎలాంటి మినహాయింపులు ఉండవని.... అధికారులకు అప్పగించిన పనుల్లో ఏమాత్రం అలక్ష్యం చేసినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గరనుంచీ సిబ్బంది అంతా భారత ఎన్నికల సంఘం ఆధీనంలోనే పనిచేస్తారని తెలిపారు. ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా ప్రశాంత ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. హ్యాండ్ బుక్, మాన్యువల్ లో సూచించిన అంశాలను క్షుణ్ణంగా ఆకలింపు చేసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు నిర్వర్తించాల్సిన పనులపై శ్రద్ధ పెట్టడంతో పాటు ప్రధానంగా ఈవీఎం, వివి ప్యాట్స్, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ ల పనితీరు, మాక్ పోలింగ్, ఓటర్ల జాబితా తదితర పనుల నిర్వహణకు పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా తెలుసుకుని సంసిద్ధులై ఉండాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం ఇవ్వాల్సిన రిపోర్టులపై అవగాహన పొంది ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 యాప్స్ పై అవగాహన పొంది ఉండాలన్నారు. ప్రధానంగా సి విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, సాక్ష్యం, ఓటర్ టర్న్ అవుట్, నో యువర్ కాండిడేట్, ఓటర్ పోర్టల్ తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలుసుకుని ఉండాలన్నారు

నీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలోని బోడెమ్మనూరు గ్రామంలో తాగునీటి పథకం నిర్వహణకు మండల పరిషత్ నిధుల నుండి రూ.3.50 లక్షలు కేటాయించడంతో నీటి స మస్యకు పరిష్కారం లభించింది. వేసవికా లం కావడంతో కుందూ నదిలో నీటి ప్రవా హం తగ్గింది. గ్రామంలో మంచినీటి సమస్య ఉండడంతో ముందస్తుగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఈ నిధుల ద్వారా సమీప గ్రామపంచాయతీ వుచ్చుకాయలపల్లి వద్ద ప్రత్యేకబోరు ఏర్పాటు చేసి పైప్లైన్ ద్వారా బోడెమ్మనూరు గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ ను నీటితో నింపుతూ ఉన్నారు. గ్రామంలో కులాయిలకు నీటిసరఫరా చేస్తున్నట్లు ఏఈ ఫణీ త్కృష్ణ తెలిపారు.ఎంపీపీ భాగ్యమ్మ చొరవ తీసుకొని నిధులు మంజూ రు చేయడంపై సర్పంచు సువర్ణ, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డుపై మురుగు..ప్రయాణం సాగేదెలా..!

విశాలాంధ్ర-బనగానపల్లె : రోడ్డుపై ము రుగు..ప్రయాణం సాగేదెలా.. అని వాహ నదారులు వాపోతున్నారు.మండల పరిధి లోనిటంగుటూరులో మురికి కాలువ నిండి పోవడంతో మురుగు రోడ్డుపై ప్రవస్తోంది. దీంతో దుర్వాసన వెదజల్లడమే కాక రోడ్డు పై ప్రయాణించె వాహనదారులు, కాలినడ కన వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే మురు గు తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఆడపిల్లలకు రక్షణ నిద్దాం... ఆడపిల్లలను చదివిద్దాం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆడపిల్లలను రక్షిద్దాం..వారి అభ్యున్నతికి చదు వు చెప్పించి స్వయంశక్తిగా ఏదిగెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి అన్నారు.మంగళవారం కోట కందు కూరులో ఉన్న మోడల్ స్కూల్ మరియు కస్తూరిబా పాఠశాలలో భేటీ బచావో...భేటీ పడావో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పార్వతి, కస్తూరిబా ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆడపిల్లలను ఆదరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంద న్నా రు.బాలికల పైన అఘాయిత్యాలు పెరిగి పోతున్నాయని వాటినుండి రక్షణ పొందెందుకు, తనకు తాను కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం దిశా చట్టాన్ని అమలు చేస్తుందన్నారు.బాల్య వివాహాలు జరుగకుండా చూసి, బాలికల భవిష్యత్ కు బాటలు వేయాలన్నారు. బాలికల పట్ల తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.

సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరాను కలిసిన నాయకులు



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్య క్షులు లక్ష్మినరసింహ ఆశీ స్సులతో మంగళవారం ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త హుస్సేన్‌బాష సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డిని మ ర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా నీలకంఠపురంకు వెళ్లి రఘువీరారెడ్డికి సాలువా వేసి పూల బొకే ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిస్థితులపై ఆరా తీశారు. ఆళ్లగడ్డ కాంగ్రెస్‌పార్టీ సమన్వయ కర్త హుస్సేన్‌బాషతో రఘు వీర మాట్లాడుతూ ర్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని.. వచ్చేది మన ప్రభుత్వమేనన్నారు. ఈసందర్భంగా హుస్సేన్ భాష మాట్లాడుతూ ఆళ్లగడ్డ కాంగ్రెస్ టికెట్ విషయంలో రఘువీరారెడ్డి తనకు భరోసా ఇచ్చారన్నారు. అనంతరం హుస్సేన్ బాష నీలకంఠపూరంలో వెలసిన నీలకంటేస్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పెనుగొండలో బాబపక్రుద్దీన్ స్వామిని దర్శనం చేసుకొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 06, మార్చి 2024

వైద్య కళాశాల మైదానం మల్టీ యుటిలిటీ నాలెడ్జ్‌కు కట్టబెట్టడం సరికాదు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : మల్టీ యుటిలిటీ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం పేరుతో కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల క్రీడా మైదానాన్ని పూర్వవిద్యార్థుల సంఘానికి కట్టబెట్టడానికి జరుగుతున్న ప్రయత్నానికి ఏఐఎస్ఎఫ్ పూర్వ జాతీయ కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు తీవ్రవ్యతిరేకతను పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రెండోస్థానం కలిగి, అనేక మంది వైద్యరంగ నిపుణులను అందించిన ఘనత కర్నూలు వైద్య కళాశాల సొంతమన్నారు. కర్నూలు నగరంలో నడి బొడ్డున ఉంటూ రోడ్డు ప్రక్కనున్న ఆస్థలంలో పూర్వ విద్యార్థి సంఘం ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులతో సంప్రదించ కుండా ఏకపక్షంగా అధికార పార్టీ నాయకుల వత్తిళ్లకు తలొగ్గి నిర్మాణానికి పూనుకోవడం కొందరి వ్యాపార ప్రయోజ నాలు దాగి ఉన్నట్లు స్పష్టం అవుతోంది. పూర్వవిద్యార్థి సంఘం వారు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల అవసరానికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టి సహాయం చేయాలి తప్పావారి స్వంత ప్రయోజనంకు అనుగుణంగా వ్యవహరించ రాదు. భవిష్యత్‌లో మెడికల్ విద్యార్థులకు అదనపు సీట్లు కేటాయించడానికి అవసరమైన ప్రభుత్వ స్థలం వదలి పెడితే ఆటంకం కలిగే ప్రమాదం ఉంది.ఇప్పటికే ప్రభుత్వ రంగం వైద్య విద్యానిధులు కేటాయింపులు తగ్గిపోతున్న నేపథ్యంలో వున్న స్థలంను వదులు కోవడం సరైనది కాదు. కర్నూలు మెడికల్ కళాశాలకు చైర్మన్‌గానున్న జిల్లాకలెక్టర్ అధికార పార్టీ నాయకుల వత్తిల్లకు తలోగ్గకుండా ప్రయివేటు ఆక్ర మణలకు స్వస్తి చెప్పి తగినచర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు డిమాండ్ చేశారు.

కారల్ మార్క్స్ నగర్‌లో సీపీఐ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నగర పాలక సంస్థ 47వ వార్డులోని కారల్ మార్క్స్ నగర్‌లో సీపీఐ జెండాను ఆపార్టీ జిల్లా సీనియర్ నాయకులు కే.జగన్నాథం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప,నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ గత 30 ఏళ్ల క్రితం ప్రభుత్వ స్థలంలో జెండాలు పాతికారల్ మార్క్స్ నగర్ పేరుతో పేదలకు పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు.పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలలో నాటినుండి నేటి వరకు కారల్ మార్క్స్ నగర్ ప్రజలు చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు.బూర్జువా పార్టీలు పేదల కోసం ఏనాడు పనిచేయలేదని, పేదల కోసం భూ పోరాటాలు చేసి,స్థలాలు ఇప్పించి ఆస్థలాల్లో నివాసం ఉండడానికి అన్ని రకాల వసతుల కోసం పోరాటం చేసింది సిపిఐ పార్టీయేనని తెలిపారు. మునెప్ప మాట్లాడుతూ పేదల కోసం పనిచేస్తున్నటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీయేనన్నారు. నగరంలో కొన్ని వేల మందికి నివాస స్థలాలు ఇప్పించి చరిత్ర సిపిఐ పార్టీదని పేర్కొన్నారు. ఈ దేశంలో పేదరికం ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీల అవసరం ప్రజలకు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు ఏ.ఈశ్వర్,ఏం.నల్లన్న,నగర నాయకులు గణేష్,నాగరాజు, మురళి, మధు, జనార్ధన్ రావు, నగర శాఖ కార్యదర్శి భువన కుమార్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : ఆరోగ్యశ్రీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కె.జగన్నాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆసుపత్రులకు బకాయిలు విడుదల చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు ధర్నాచౌక్‌లో నిరాహార దీక్ష చేపట్టారు.ఈ దీక్షకు నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కె.జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆసుపత్రులకు 9 నెలలుగా నిధులు విడుదల చేయకపోతే పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలు ఎలా అందుతాయని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల కాక ఆసుపత్రుల యాజ మాన్యాలు పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు నిరాకరిస్తున్నాయని చెప్పారు. ప్రతి నెల ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు కేటాయించకుండా లక్షలాది పేదల ప్రాణాలతో చలగాటమాడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేసి పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, సీపీఐ కర్నూల్ నగర కార్యవర్గ సభ్యులు మల్లన్న, డిహెచ్ పీఎస్ నగర అధ్యక్ష కార్యదర్శులు కుమార్ రాజా, రామచంద్రుడు , సిపిఐ మహిళా నాయకురాలు శాంతమ్మ, విజయమ్మలు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం విక్రేత అరెస్ట్

విశాలాంధ్ర-హెరాలగుంద: పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద గోనె హాల్లో 288 కర్ణాటక మద్యంబాటిళ్లు అమ్ము తున్నాడని సమాచారం మేరకు దాడి చేయగా ముద్దాయి తన గడ్డివాములో దాచిపెట్టిన కర్ణాటక మధ్యాన్నాం పట్టుకొని ముద్దాయి నీలకంఠను అరెస్టు చేశామని ఎస్ఐ పెద్దయ్య నాయుడు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా అసాంఘిక కార్యకలాపా లకు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. మండలంలో అక్రమ మద్యం రవాణా కాకుండా పోలీసులు గట్టిగా పెట్టామన్నారు. కర్ణాటక మద్యం అమ్మిన తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దాడిలో పోలీసులు షేక్షావలి, రాజగోపాల్ పాల్గొన్నారు.

స్కావెంజర్స్ పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్కావెంజర్స్‌కు 12 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, వారికి తక్షణమే జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్కూల్స్ స్కావెంజర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు కలెక్టరేట్ గాంధీ విగ్రహం ఎదుట స్కావెంజర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బాత్ రూమ్ములలో మలమూత్రలను శుభ్రపరిచే కార్మికులను ఆయాలుగా కాకుండా స్వీపర్సు(స్కావెంజర్స్) గా గుర్తించి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సఫాయి కార్మికుల కర్మచారుల చట్టంలోని 108 జీవో ప్రకారం 13,500 జీతం ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో వీరిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.21 వేలు కనీస వేతనం, గుర్తింపు కార్డులు, పి.ఎఫ్,ఈ.ఎస్.ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ స్కావెంజర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని అన్నారు. డిమాండ్లను ప్రభు త్వం పరిష్కరించని పక్షంలో ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి స్వీపర్లను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీసీ.రెహమాన్,ఆటోవర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రాము, రేణుక, ఆయాల సంఘం నాయకులు సిద్ధమ్మ, సుంకమ్మ, లక్ష్మీదేవి, నరేంద్ర పాల్గొన్నారు.

కర్నాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామ శివారులోని బాట మారెమ్మ గుడి దగ్గర కర్నాటక లోని గిలకసూగూరు క్యాంపు నుండి మల్కాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా మంగళవారం ఎస్ఐ మహేష్ కుమార్ పోలీసులతో దాడులు నిర్వహించారు. వారి వద్దనుండి ఆరు బాక్సుల కర్ణాటక మద్యాన్ని, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ కు పంపినట్లు ఆయన వెల్లడించారు. మండలంలో ఎవరైనా కర్ణాటక మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యం

విశాలాంధ్ర-దేవనకొండ : దేవనకొండ మండల పరిధిలోని వెలమకూరు,సింగపురం, కూకటికొండ. పల్లె దొడ్డి. గద్దిరాల.గ్రామాలలో పర్యటన చేపట్టిన ఆలూరు నియోజక వర్గ ఇంచార్జ్ విరుపాక్షికి ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో గ్రామ నాయకులు కార్యకర్తలతో కలసి పర్యటిస్తూ ప్రజా సమస్యలు వింటూనే ముందకు సాగారు. నన్ను ఆశీర్వ దించండి మీకు తోడుగా నేనున్నానంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో దివాకర్‌నాయుడు, లుముంబా, ఎంపీటీసీ శ్రీనివాసులు, ఎలంకూర్ ధనుంజయ యాదవ్, ఎలంకూరు రామచంద్ర, పాలకుర్తి హర్షవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నిజాలరెడ్డి, గఫూర్, సుధాకర్,జనార్ధన్, ఎంపీటీసీలు కో -ఆప్షన్ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, విద్యాకమిటీ చైర్మన్లు, వార్డు మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీ కొని వ్యక్తి మృతి

తుగ్గలి-విశాలాంధ్ర : మండల పరిధిలోని రాంకొండ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న తిరుమల రెడ్డి పొలం దగ్గర ఉన్న రైల్వే ట్రాక్ పై కురువ శివయ్య అనే వ్యక్తి రైలు కింద పడి మరణించినట్లు డోన్ రైల్వే పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే రాంకొండకి చెందిన శివయ్య గత కొన్ని సంవత్సరాల నుండి మతి స్థిమితం లేకుండా కాలినడకన రాంకొండ ఆర్ఎస్ పెండేకల్ స్టేషన్‌కు నిత్యం తిరుగుతూ ఉండేవాడన్నారు. 3 రోజుల నుంచి పూర్తి మతిస్థిమితం లేకుండా ఎటుపోయాడో తెలియక తన కుమారుడైన సునీల్ తన తండ్రికోసం 3 రోజులుగా బంధువుల ఇంటికి వెళ్లి తన తండ్రి గురించి విచారిస్తూ ఉండటంతో మంగళవారం తన తండ్రి పెండెకల్ గ్రామ సమీపాన రైల్వే ట్రాక్ దగ్గర మరణించిన వార్త విని విస్తుపోయి రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో డోన్ రైల్వే పోలీస్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పోస్ట్ మార్టం నిమిత్తం డోన్ కు తరలించినట్లు తెలిపారు. శివయ్య మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉందిని రైల్వే పోలీస్ అధికారులు తెలిపారు.

వైభవంగా పక్కిరప్ప తాత ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర - కోడుమూరు: కోడుమూరు పట్టణంలోని హంద్రీనది ఒడ్డున వెలసిన శ్రీ వల్లేలాంబ దేవి ఆలయ ఆవరణలో శ్రీ పక్కిరప్పతాతర్యుల తొలి ఆరాధన ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి.ఆరాధన మహోత్సవాలు రంగన్న తాతభక్త బృందం,జడ్పీటీసీ సభ్యులు రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం మహాగణపతి పూజ, సంప్రోక్షణ, గంగా పూజ,ప్రతిమ దర్శనం, తీర్థ ప్రసాద వితరణ వంటి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైసీపీ ఇన్చార్జ్ ఆదిమూలపు సతీష్,శ్రీలక్ష్మి వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, నాయకులు కుందము ప్రతాప్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు, సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సుబ్బా రావు, భక్తులు, శిష్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : నగర పాలక సంస్థ 1వవార్డులోని రాఘవేంద్ర మఠం వద్ద రూ. 2.20 కోట్లతో చేపట్టిన బండు రోడ్డు, లైటింగ్ పనులను నగర మేయర్ బివై రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, కర్నూలు ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి ఇంతియాజ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, 1వవార్డు కార్పొరేటర్ షాషావలి, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మగుండం క్షేత్రం ధర్మకర్తల మండలి..

విశాలాంధ్ర- వెల్దుర్తి : పట్టణ సమీపంలోని మహిమాన్విత బ్రహ్మగుండం క్షేత్రం ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకరాం మంగళవారం అట్టహాసంగా జరిగింది. క్షేత్రంలోని శ్రీరాములవారి దేవాలయంలో ఈఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, జడ్పిటిసి,సర్పంచ్, సమక్షంలో నూతన కమిటీ సభ్యులు బొమ్మన పెద్దిరెడ్డి, సి సత్యనారాయణ, వై వెంకటరమణమ్మ, బి సుజాత. కె పుల్లమ్మ, వి శివమ్మ, ఎమ్ మధు, ఎక్స్ అఫీషియో మెంబర్గా అర్చకులు టి.శివలను ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడిడ ప్రమాణ స్వీకరాం చేయించారు. అనంతరం సభ్యులు ఏకగ్రీవంగా బొమ్మన పెద్దిరెడ్డిని చైర్మన్ గా ఎన్నుకున్నారు. చైర్మన్, సభ్యులను అధికారులు, అభిమానులు ఘనంగా సత్కరించి సన్మానించారు.

ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి

స్ట్రాంగ్ రూములు పరిశీలించిన జిల్లా కలెక్టర్ సృజన.. ఎస్పీ కృష్ణకాంత్

విశాలాంధ్ర-ఆలూరు : ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్ట్రాంగ్ రూములు పోలింగ్ మెటీరియల్ డిస్పాచ్ సెంటర్ను ఎస్పీ కృష్ణకాంత్, ఆలూరు తహసిల్దారు తో కలిసి జిల్లా కలెక్టర్ డా. సృజన పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్లోకి వెళ్లి సౌకర్యాలు, కళాశాల ఆవరణలో కలియతిరిగి పరిశీలించారు. అదేవిధంగా పోలింగ్ శాతం తక్కువగా ఉందని తెలుసుకుని నేషనల్ పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఎన్నికల అధికారి తహసీల్దార్, డీయస్పీలతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ శాతం ఎందుకు తక్కువగా ఉందన్న విషయాలను కూడా ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో స్ట్రాంగ్ రూమ్ వద్ద ప్రత్యేకంగా షామియానాలు, తగిన బస్సులు ఇతరాంతరం సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉంటే వెంటనే తనదృష్టికి తీసుకు రావాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి తహసీల్దార్ కి ఆదేశించారు. ఎప్పటికప్పుడు విషయాలను తనదృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డీయస్పీ శివనారాయణస్వామి, తహసీల్దార్,టూటౌన్ సీఐలు ,ఎస్ఐలు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆలూరు మండలం పెద్ద హెరాతూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సందర్శించారు. ప్రశాంత పోలింగ్ నిర్వహణపై జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి గ్రామస్తులతో కలిసి ముచ్చటించారు. మీకు ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకు రావాలన్నారు. నిర్భయంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు ఎన్నికల సందర్భంగా గొడవలు ఏవైనా కక్షలు ఉంటే మానుకోవాలని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు లేదంటే అలాంటివి ఏమైనా జరిగితే మీ పైన బైండరు కేసులు పెడతామని ఎస్పీ కూడా సూచించారు.

అక్రమ రవాణ కట్టడికి పకడ్బందీ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్తు : ఎన్నికలు సమీపిస్తున్నందున అంతర్ రాష్ట్ర సరిహద్దులోని మంత్రాలయ మండలం, మాధవరం పోలీసు స్టేషన్ పరిధిలోని మాధవరం చెక్ పోస్టు (కర్ణాటకబార్డర్)ను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ సృజనతో కలిసి స్ట్రాంగ్ రూమ్‌లు, పార్కింగ్‌ప్రదేశాలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి సూచనలు చేశారు. డబ్బు, అక్రమ మద్యం రవాణా జరగకుండా కట్టడి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసులు అక్రమ రవాణాపై నిఘా పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ తగు సూచనలు చేశారు. పకడ్బందీగా వాహనాల తనిఖీలు చేయాలన్నారు. ఎస్పీ వెంట ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, స్పెషల్‌బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి, మంత్రాలయం సీఐ ఎరిషావలి, కోసిగి సీఐ ప్రసాద్, ఎస్సైలు ఉన్నారు.

జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-పత్తికొండ: జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కొండగేరి, రాజీవ్ నగర్ కాలనీ,డిగ్రీకళాశాల దగ్గర పూర్తయిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మండలంలోని నలకదొడ్డిలో రైతు భరోసా కేంద్రం, గ్రామ వార్డు సచివాలయం, సీసీ రోడ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని చేసి చూపించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, జడ్పిటిసి ఉరుకుందమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు, జిల్లా కార్యదర్శి శ్రీరంగడు, లలితా రామచంద్ర, మాజీ సర్పంచ్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు-డా.శైలేష్ కుమార్

విశాలాంధ్ర -కల్లూరు: విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం పూర్తిచేయాలని రాష్ట్ర బాల స్వస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శైలేష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని ఉలిందకొండ పీహెచ్‌సి పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆర్‌బిఎస్‌కే డా.శైలేష్ కుమార్ పర్యటించి ఉలిందకొండలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పిల్లలను గుర్తించి పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి టెలిసిట్ ను పరిశీలించి ఆ ఇంటికి సంబంధించిన పిల్లల వివరాలను కుటుంబీకులను అడిగి ఆరాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందని గత పది సంవత్సరాల క్రితమే పల్స్ పోలియో వ్యాధిని వందశాతం అధిగమించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఇతర దేశాల నుండి రాకపోకలు జరుగుతున్న నేపథ్యంలో పల్స్ పోలియో పిల్లలకు సోకే అవకాశాలు ఉన్నందున ఈ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం వహించకుండా ఐదేళ్లలోపున్న ప్రతి ఒక్క పిల్లలకు పల్స్ పోలియో రెండు చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ విజయ్ కుమార్ ,ఏఎన్ఎం పద్మావతి, ఆశ నాగమణి, అంగన్వాడి టీచర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి

విశాలాంధ్ర - చిప్పగిరి : నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని ఆలూరు నియోజక వర్గం వైసీపీ సమన్వయకర్త విరుపాక్షి అన్నారు. మంగళవారం మండల కేంద్ర మైన చిప్పగిరి లోని నియోజకవర్గ ఇన్చార్జ్ విరుపాక్షి స్వగృహం నందు మండల పరిధిలోని నేమకల్లు గ్రామానికి చెందిన లలితమ్మ అనారోగ్యానికి గురైనందున సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 70. వేలు చెక్కును బాధితురాలు కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదల కొరకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే లలితమ్మకు రూ.70 వేలు చెక్కు రూపంలో అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్ బెల్డోన ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో నేడు మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-పెద్దకడబూరు: ఏపీ స్కిల్ డెవలెప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో నేడు మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కాలేజి నందు మెగా జాబ్ మేళా జరుగుతున్నట్లు మంగళవారం పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు తెలిపారు. ఇందులో దాదాపు 20 కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పదవ తరగతి పాసైన వారి నుండి పోస్టు గ్రాడ్యుయేట్ వరకు చదివిన వారికి వారి వారి విద్యార్హత ఆధారంగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. కావున మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కర్నూలు జిల్లాలో 813మంది గైర్హాజరు

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆర్ఐఓ. గురవయ్య శెట్టి మంగళవారం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా 20927 మందికి గాను 20114మంది హాజరయ్యారని 813 మంది గైర్హాజరయ్యారు ఆయన తెలిపారు. జిల్లాలో ఎవరన్నా పరీక్షలకు మాస్ కాఫీ పాల్పడితే ఉపేక్షించేది లేదని అటువంటి వారిపైన కఠినమైన తప్పని వారి హెచ్చరించారు ,పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఒక నిమిషం ఆలస్యమైన అనుమతించబడదని వారు తెలిపారు.

విద్యార్థులకు పది ఫలితాలే తొలిమెట్టు

విశాలాంధ్ర-సి.బెళగల్ : విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే పది ఫలితాలే వారికి తొలి మెట్టని డీఈవో శ్యాముల్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నిపాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సి.బెళగల్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధిస్తేనే వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. మండలంలో ఈ ఎడాది పది పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం డీఈవో విద్యార్థులతో మాట్లా డుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలంటే విద్యా ప్రణాళిక అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యను అభ్యసించాలని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఆయా పాఠశాలలు ఆయన తనిఖీ నిర్వహించారు.

శివరాత్రి ఉత్సవాల గోడ.. కరపత్రాల విడుదల

విశాలాంధ్ర- వెల్దుర్తి : నూతన కమిటీ చైర్మన్. అతిధులు సభ్యులు ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహించే,శివరాత్రిఉత్సవాలకరపత్రాలను, పోస్టర్లను విడుదల చేశారు. 8న రాత్రి జాగరణ, స్వామి వారి కళ్యాణం, నాటక ప్రదర్శన, 9న పారాయణం, 10న రథోత్సవం, 11న వసంతోత్సవం, సీనియర్ క్యాటగిరి విభాగంలో ఒంగోలు కోడెలకు బండ లాగుడు పందేలు నిర్వహించి విజేతలకు వరుసగా రూ.50వేలు, రూ. 40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు ఇవ్వనున్నామన్నారు. పాల్గొనదలచిన వారు 94929 46201, 97036 74555 నెంబర్లు సంప్రదించాలని కోరారు. ఆయా కార్యక్రమాలలో ఆలయ మాజీ ఈవో హనుమంతరావ్, వైసీపీ మండల కార్యదర్శి వెంకట్నాయుడు. వెంకటేశ్వర్లు, శివారెడ్డి,రఘురెడ్డి, ఆరిఫ్, ఎల్లయ్యలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో వేసవిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో సర్పంచు నాగరాజు ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ కింద మంగళవారం తాగునీటి బోర్ వేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనయే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ కింద గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి బోర్ వేయించామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

10న గురుకుల (బాలికల) ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-వెల్దుర్తి : బిఆర్. అంబేద్కర్ గురుకుల(బాలికల) పాఠశాల వెల్దుర్తి నందు ఈనెల 10న 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతికి ప్రవేశ పరీక్షలునిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న మంగళవారం ఓప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 10న ఉదయం10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించబడు నన్నారు.ఈపరీక్షలకు దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వం వెబ్సైట్ నందు హాల్ టిక్కెట్లనుడౌన్లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్ నందు ఫోటో తప్పుగా ఉన్న విద్యార్థులుఖచ్చితంగా హెచ్ఎం ధృవీకరించిన స్టడీ సర్టిఫికేట్ మరియు ఒరిజినల్‌ఆధార్కార్డును పరీక్ష వచ్చే సమయంలో తీసుకొనిరావాలన్నారు. పరీక్ష వ్రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలన్నారు.

టీటీసీ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్ : ప్రభుత్వం పరీక్షల విభాగం వారి ఆదేశాల మేరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ (టిటిసి) సంబంధించి రాష్ట్రంలో 17న డిసెంబర్ 2023న టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ నిర్వహించి ఫలితాలుప్రకటించబడ్డాయి.అభ్యర్థులు సర్టిఫికెట్లు సంబంధించిన జిల్లా విద్యా అధికారులకు విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, వైఎస్ఆర్ కడప, మరియు అనంతపురం జిల్లాలో గడువులోగా పంపించబడ్డాయని అన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సామ్యూల్ తెలియజేశారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 06, మార్చి 2024

నీటి సమస్యపై గరం గరంగా మండల సమావేశం

విశాలాంధ్ర -వెలుగోడు : మండలం లోని పలు గ్రామాల్లో నీటిసమస్యపై ప్రజా ప్రతినిధులు , అధికారుల మధ్య గరం గరంగా వాడి వేడి చర్చ జరిగింది. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి లాలం రమేష్ అధ్యక్షత న మండల సర్వ సభ్య సమావేశం జరిగింది.వేల్పనూరు లో బోర్ల కు హాండ్స్ లేవని ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని ఎంపిటిసి సభ్యులు జనాబ్ రెడ్డి అన్నారు.మోత్కూర్ గ్రామస్థులు మాధవరం గ్రామానికి వచ్చి నీళ్లు పట్టుకుపోతున్నారు. మోత్కూర్ గ్రామంలో నీటి సమస్యను తీర్చరా అంటూ మాధవరం సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణానికి సి.డబ్ల్యు.ఎస్ స్కీము నుంచి నీరు సక్రమంగా అందించడం లేదని , పంపుహౌస్ వద్ద సంప్ లో నీళ్లు ఉన్నా , వెలుగోడు కు చెందిన మోటార్లు ఎందుకు బంద్ చేస్తున్నారని , సంబంధిత కాంట్రాక్టర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సర్పంచ్ జయపాల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జమ్మినగర్ లో కొత్త బోర్లు వేస్తే నీళ్లు రావడం లేదని వైస్ ఎంపిపి శంకర్ నాయక్ అన్నారు. ఈ సమస్య పై ఆర్ డబ్ల్యు ఎస్ ఏ.ఇ పక్కిరయ్య సమాధానం ఇస్తూ వెలుగోడు ప%శీ%పుహౌస్ కాంట్రాక్టర్ కు ఎన్ని సార్లు చెప్పిన చలనం లేదని , మరమ్మత్తు పనులు ఒక్కరోజులో చేయాల్సినవి , మూడు రోజులు చేస్తున్నారని ఆరోపించారు. వేసవి కాలం దృష్ట్యా వెలుగోడు గ్రామములో సి.వి.నగర్ , గాంధీ నగర్ , ఇందిరానగర్ లలో నీటి సమస్య ఉందని , కావున ట్యాంకు ల వద్ద కొత్త బోర్లు వేసి , ట్యాంక్ కు కనెక్షన్ ఇస్తే కొంత నీటి సమస్య తీరుతుందని అన్నారు.పాఠశాల లోని నాడు - నేడు పనులకు సిమెంట్ కొరత తో గదుల నిర్మాణాల్లో జాప్యం జరుగుతోందని ఎం.ఇ. ఓ బ్రహ్మం నాయక్ అన్నారు.కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంనకు గర్భవతులు వెళితే సాధారణ డెలివరీ అవుతున్నా వైద్యులు గర్భవతులను సిజేరియన్ చేయాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సర్పంచ్ జైపాల్ ధ్వజమెత్తారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి గన్ని బాగ్స్ సరఫరా చేయాలని వేల్పనూరు ఎంపిటిసి జనాబ్ రెడ్డి అన్నారు.వెలుగోడు లో కుక్కల బెడద తో ఒక పిల్లవాడు మరణించాడని , కుక్కలకు వ్యాక్సిన్ వేయాలని వైస్ ఎంపిపి నసిరుద్దీన్ అన్నారు.పశు వైద్యాధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధులు కేటాయిస్తే వ్యాక్సిన్ లు తెప్పిస్తామని లేదా జులై 6 తేదీ మాత్రమే వ్యాక్సిన్ లు వేయడం జరుగుతుందని అన్నారు.ఎంపిడిఓ శివప్రసాద్ వర్మ మాట్లాడుతూ బాలికల జనన శాతం తగ్గుతుందని , దీనివల్ల భవిష్యత్తు లో యువకులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధం విధించిన కొందరు ప్రైవేటు ఆసుపత్రిల్లో వైద్యులు డబ్బులు కొరకు లింగ నిర్ధారణ చేస్తున్నారని దీన్ని అందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని , ప్రజా ప్రతినిధులు ప్రజల కు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ఉద్యానవన పంటలు సాగు చేస్తే ఎక్కువ ఆదాయం పొందవచ్చని , ఎన్ ఆర్జిఎస్ , ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీపై సాగు చేయవచ్చని తెలిపారు.రెవెన్యూ , తెలుగు గంగ , ఆర్టీసీ , పోలీస్ , ఆర్ అండ్ బి , ఎక్సైజ్ శాఖల అధికారుల గైర్హాజరుపై ఎంపీపీ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.వీరిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరు కు పిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు , కార్యదర్శులు , సర్పంచులు , ఎంపిటిసిలు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా పేదలందరికీ జగనన్న పక్కగృహాలు

విశాలాంధ్ర-నందికొట్కూరు: రాష్ట్రంలోని ఇల్లు లేని నిరుపేదలకు రాజకీయాల కతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి జగనన్న పక్క గృహాల లబ్ధిదారులుగా ఎంపిక చేసి సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ ధారా అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జైకిసాన్‌పార్క్ నందు కమిషనర్ టి.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జగనన్న పక్క గృహాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ సుధాకర్ రెడ్డి తో పాటుగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ దార హాజరయ్యారు. అనంతరం ఇల్లు లేని నిరుపేదల లబ్ధిదారులకు జగనన్న పక్క గృహాల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ ధార అందజేశారు. సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ దార మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళుతున్న గొప్ప పరిపాలన నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇచ్చిన మాట నెరవేరుస్తూ కులమత రాజకీయాలకతీతంగా అర్హత కలిగిన నిరుపేదలైన వారందరికీ జగనన్న పక్క గృహాలకు ఎంపిక చేసి వారికి రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు ఇస్తూ హక్కుదారులు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి పరిపాలన మునుపెన్నడూ జరగలేదన్నారు. గత టిడిపి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలి అంటే మధ్య దళారి వ్యవస్థ దోచుకునేదని విమర్శిస్తూ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిన పరిపాలన, వైసిపి ప్రభుత్వం జగనన్నకే సాధ్యమైందన్నారు. ప్రజా సంక్షేమం భవిష్యత్తులో కొనసాగాలి అంటే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ సంక్షేమ పథకాలు అందించిన జగనన్న నాయకత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. నియోజవర్గంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో సీఎం జగనన్న ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, తనను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలిపించాలని ఆయన కోరారు.

టీడీపీ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెల కుంట్లలో మంగళవారం స్వామినగర్‌లో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన బాబు సూపర్ 6 ప్రజావేదిక కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బీసీజనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాల కల్పన మీద దృష్టిపెట్టకుండా,ఉన్న కంపె నీలను తరిమెయడంలో దృష్టి పెట్టి యువతకు ఉద్యోగాలను దూరం చేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, మద్యం నిషేధం చే శాకే 2024 ఎన్నికల్లో ఓటు అడుగుతానని ప్రగల్భాలు పలి కిన జగన్ రెడ్డి ఇప్పుడు ఏమొహం పెట్టుకొని ఓటు అడుగు తాడని బీసీ జనార్ధన్ రెడ్డి ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం లో ఆర్టీసీ చార్జీలు పెంచారు, కరెంట్ చార్జీలు ఏకంగా 9 సార్లు వివిధ పేర్లు పెట్టి పెంచిన ఘనత జగన్ రెడ్డిది అన్నారు. అలాగే చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారు అని బీసీ ఆరోపించారు.సపంద సృష్టించే మార్గం చూపకుండా వినాశనాలే పరామవాదిగా పెట్టుకొని జగన్ రెడ్డి పాలన సాగిస్తున్నారు అని, రెండు నెలల పాటు రాష్ట్రభవిష్యత్తు కోసం ప్రజలందరూ కలిసికట్టు గా పనిచేసి ఈ అసమర్థ ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని బీసీ జనార్దన్ రెడ్డిఅన్నారు.అలాగే చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి ప్రజలకు వివరించారు. కార్య క్రమంలో టీడీపీ నాయకులు మండల ఇతర స్థానిక టీడీపీ,జనసేన నాయకులు కార్యకర్తలు, ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధిని అడ్డుకుంటున్నారు- మాజీ ఎమ్మెల్యే బీసీపై ఎమ్మెల్యే కాటసాని విమర్శలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : పేదల సంక్షేమ అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్న టిడిపి నాయకులపై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మండిపడ్డారు. వివిధ పథకాలతో పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలను వారి అకౌంట్లో జమ చేస్తుంటే కడుపు మంటతో టిడిపి అధినేత,నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సాయి సదన్ ఆడిటోరియం నందు నిర్వహించిన మేము సిద్ధం మా పోలింగ్ బూత్ సిద్ధం కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డిబిటి ద్వారా రు 2,53,000కోట్లు,నాన్ డిబిటి ద్వారా రు 1,70,000 కొట్లు పేదల సంక్షేమం కోసం వారి అకౌంట్లో జమ చేశారన్నారు. బనగానపల్లి నియోజకవర్గంలోనే32 పథకాల ద్వారా రు 1645 కోట్లు పేదల సంక్షేమం కోసం ఖర్చు చేశామన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న టిడిపి నాయకులకు కనపడకపోవడం విడ్డూరమన్నారు. కొలిమిగుండ్ల మండలంలోని ఆయా గ్రామాలలో అర్హులైన పేదలకు 8000 వేల ఎకరాల భూమిని పంపిణీకి సిద్ధం చేస్తుంటే పేదల అభివృద్ధిని ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి కోర్టుకు వెళ్లి అడ్డుపడుతున్నారన్నారు. పేదలకు మంచి జరుగుతుంటే హర్షించాల్సింది పోయి అడుగడుగునా అడ్డు తగలడం ఎంతవరకు సబబు అన్నారు. ఎన్నో మంచి పనులు చేసిన వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేలా బూతు కన్వీనర్లు గ్రామ నాయకులు ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు లాయర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, ఎస్వి నారాయణరెడ్డి, ఎస్ రామిరెడ్డి,జెసిఎస్ కన్వీనర్ రాజారెడ్డి, వెంకటసుబ్బయ్య, రామసుబ్బయ్య, డాక్టర్ పెద్ద దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్

కేసు నమోదు అయిన 48 గంటల్లోనే ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర-నందికొట్కూరు: ఇంట్లో బంగారం దొంగతనం కేసులో నిందితుని మంగళవారం నందికొట్కూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నందికొట్కూరు రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ విజయభాస్కర్ దొంగతనం కేసు చేదన వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల మేరకు మిడుతూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదారుడు షేక్ మహ్మద్‌గౌస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నా రు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టగా ముద్దాయి నందికొట్కూరుకు చెందిన షేక్ మహ్మద్ హుస్సేన్(27)ను మంగళవారం పట్టణ సమీపంలోని మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతంలో ఎస్సై జగన్మోహన్, మరియు పోలీసు ఇబ్బందితో కలిసి ముద్దాయిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగినదన్నారు.అదుపులోకి తీసుకున్న ముద్దాయి షేక్ మహమ్మద్ హుస్సేన్ వద్ద నుండి 11 తులాల బంగారం ఆభరణాలు, నగదు రూ.20వేలను పంచాయతీ దారుల సమక్షంలో స్వాధీనంలోకి తీసుకోవడమైనదన్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం వస్తువుల విలువ రూ.6 లక్షలు ఉంటుందని పట్టుబడిన ముద్దాయిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపించడం జరిగిందని తెలిపారు. అనంతరం ముద్దాయిని చాకచక్యంగా పట్టుకోవడంలో కృషిచేసిన పోలీస్ సిబ్బందికి డిఎస్పి శ్రీనివాసరావు సూచనల మేరకు సీఐ విజయభాస్కర్, ఎస్సై జగన్మోహన్ తో కలిసి పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలుపుతూ రివార్డులు అందజేశారు.

బీసీ వెంటే మేమంటున్న ఇందిరమ్మ కాలనీవాసులు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెల కుంట్లలో మంగళవారం జరిగిన బాబుసూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇందిరమ్మ కాలనీలో మాజీ ఎమ్మెల్యే, బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన కావాడి ఏసు బాబు, సద్దాం, ఏసుపాదలు, శాంతిరాజు, రవి, వాసు, మాధవ్, శాంత కుమార్, ప్రవీణ్, ప్రేమ్,రాజు, విశాల్, కృపవారం,కృపరాజు, రత్నకుమార్ తదితర 15 కుటుంబాలు చేరాయి. మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో చాలా కాలంగా తీవ్ర నీటి కొరత ఉన్న వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, కాలనీలో ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదు, బీసీ జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన మెయిన్ సీసీ రోడ్ తప్ప వైసీపీ ప్రభుత్వం ఒక్క మీటర్ రోడ్ కూడా వేయలేదు అని తెలిపారు. ఇంకా బీసీ జనార్దన్ రెడ్డినాయకత్వం, బాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలకు ఆకర్షతులై టీడీపీ కండువా కప్పుకున్నాం అన్నారు.

వృద్ధులకు ఆర్థిక సాయం- గ్రంథాల రిటైర్డ్ అధికారి నరసింహారెడ్డి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పల్లె వీరమ్మ భర్త పల్లె పెద్ద జమాల్ రెడ్డి గారి



జ్ఞాపకార్థం మండల కేంద్రమైన కోవెలకుంట్లలో వృద్ధులకు వికలాంగులకుఅనాధలకు మానసిక రోగులకు 150 మందికి ఒక్కొక్కరికి రూ.100 చొప్పున ఆర్థిక సహాయాన్ని గ్రంథాల రిటైర్డ్ అధికారి నరసింహారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 మే నెల నుంచి ఇప్పటి వరకు ప్రతినెల నాకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం వృద్ధులు వికలాంగులు మానసిక రోగులు మాట్లాడుతూ నరసింహారెడ్డి మాకు ప్రతి నెల ఆర్థిక సహాయాన్ని అందించిన పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నట్లు తెలిపారు.

పంపిణీ వేగవంతం చేయండి

విశాలాంధ్ర-చాగలమర్రి: ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేయా లని ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి వాలంటీర్లను ఆదేశించారు. మంగళవారం మండలంలోని శెట్టివీడు, గొడిగనూరు, ముత్యాలపాడు, డి.వని పెంట, మల్లెవేముల, మద్దూరు సచివాలయ పరధిలో ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 11,728 ఆరోగ్య శ్రీ కార్డులు మంజూరయ్యాయన్నారు.ఈకార్డుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు,సచివాలయాల సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ముస్తాబైన రుద్ర కోటేశ్వరుడు



విశాలాంధ్ర-వెలుగోడు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు - వెలుగోడు మధ్య నల్లకాల్వ గ్రామానికి 15 కి.మీ దూరంలో నల్లమల అడవిలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం రుద్రాణి సమేత రుద్రకోటేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి కి ముస్తాబైనది.ఈ దేవాలయం నకు పురాణ చరిత్ర కలదు.1925 లో చంద్ర తిరుపెమ్ రెడ్డి ఈ ప్రాంతంలో పశువుల ను మేపుతూ చెట్టు నీడన విశ్రమించిన సమయంలో కలలో రుద్ర కోటేశ్వర స్వామి కనిపించి సమీపంలో ని పుట్టలో శివలింగం ఉందని,ఆ శివలింగాన్ని జీర్ణోద్ధరణ గావింపుమని అజ్ఞాపించారు. పుట్ట ను త్రవ్వి చూడగా శివలింగం బయట పడింది. ఆ శివలింగం ను చుట్టు ప్రక్కల గ్రామస్థుల సహకారంతో జీర్ణోద్ధరణ గావించినట్లు శాసనములు తెలుపు చున్నవి. అప్పటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలను వారి వంశీకులు వైభవంగా జరుపుతున్నారు.ఈ మహక్షేత్రం లో ఈశ్వరుడు స్వయంభూ లింగరూపంలో వెలసినాడని పురాణ గాథలు చెపుతున్నాయి.ఈ క్షేత్రం లో పూర్వం రావణ సంహరణంతా రం శ్రీరామచంద్రులు ఈ స్వయంభూ శివలింగాన్ని దర్శించి తరించి నట్లు చరిత్ర చెబుతోంది.బ్రహ్మాది దేవతలు , సకల మహర్షులు ఈ క్షేత్రాన్ని నిత్యం దర్శించుకుంటున్నారని ప్రజా వాక్కు . శ్రీ లక్ష్మి సమేతుడై విష్ణు మూర్తి ఇచ్చట మల్లికార్జున స్వామిని సేవిస్తుంటారని స్థల మహిమ చాటు తున్నది.ఈ క్షేత్రం లో నేటికి కూడా ఈశ్వరుడు జ్యోతి రూపంలో , నాగేంద్రుడు రూపములో కొందరి భక్తులకు దర్శనము ఇస్తున్నట్లు అందరూ చెపుతారు.క్షేత్రం లోని కోనేటి నీరు ఎల్లప్పుడూ గోరు వెచ్చగా ఉండటం ప్రత్యేకత. ఈ మహక్షేత్రం ను దర్శించే వారు దారి తప్పినచో కోయదంపతుల రూపంలో రుద్రకోటేశ్వర స్వామి క్షేత్రం నకు దారి చూపడం జరుగుతుందని ప్రజల నమ్మకం .ఈ క్షేత్రం నకు ఈశాన్యం దిక్కున గల కల్పవృక్షం నకు ఐదు కొమ్మలు కలవు.బూడిద రంగులో ఉన్న ఈ చెట్టును ఎచ్చట తాకినను పాలు స్రవించును. ఈ చెట్టు నీడన ఒక షిద్దుడు తపస్సు చేసినట్లు పురాణ విదితం.ఈ చెట్టును పూజించిన వారికి సంతానం ప్రాప్తి కలుగుతుందని పలువురు నమ్ముతున్నారు.చంద్ర తిరుపెమ్ రెడ్డి వంశస్థులైన వెలుగోడు కు చెందిన డాక్టర్ శివ శంకర రెడ్డి , వారి సతీమణి సీతాలక్ష్మమ్మ లు ఆధ్వర్యంలో అభిషేకం , శివార్చన , లక్ష దీపార్చన , కుంకుమార్చన శ్రీ రుద్రకోటేశ్వర దేవతలకు 8 తేదీ శివరాత్రి మహోత్సవం రోజు జరపబడును. మహాశివరాత్రి రోజు ఉదయం 7 గంటల నుంచి మరుసటి రోజు 7 గంటల వరకు కర్నాటక శివస్వామి ఆధ్వర్యంలో శివనామ సంకీర్తన ఏకాహాంశీం జరుగును. 9 తేదీ ఉదయం 9 గంటలకు శివ పార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరుగును. అన్నదాన కార్యక్రమం జరుగును. శివరాత్రి జాగరణ సందర్భంగా నంద్యాల శ్రీరామ డ్రెస్ కంపెనీ వారిచే సత్య హరిశ్చంద్ర, పడక సీను, మయ సభ, కర్ణ రహస్యం, భవాని సీను మొదలగు పౌరాణిక నాటికలు ప్రదర్శిస్తారని , బోయరేవుల గ్రామ సుంకుల పరమేశ్వరి భజన మండలి వారిచే భజనలు, ఎర్రగుడూరు , శాంతినిలయం వారిచే ప్రభలు విద్యుత్ దీపాలంకరణతో తీసుకు వస్తారని ఆలయ ధర్మకర్త తెలిపారు.ఈ క్షేత్రానికి నంద్యాల ,ఆత్మకూరు , వెలుగోడు గ్రామాల నుంచి ఆర్టీసీ వారు భక్తులకు బస్ సౌకర్యం ఏర్పాటు చేశారు.

నంద్యాలలో వేసవిలో నీటిఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు- మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా

విశాలాంధ్ర - నంద్యాల : వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని నంద్యాల ప్రజలు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి ముందస్తు చర్యలను చేపట్టారు. ఈ మేరకు బండిఆత్మకూరు మండలం సంతజూటూరు పికప్ ఆనకట్టను పరిశీలించి త్రాగునీటి అవసరాలకు సంబంధించిన నీటిని నంద్యాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్లు, ఇంజనీర్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలను చేపట్టాలని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు బండిఆత్మకూరు మండలం సంతజూటూరు ఆనకట్టను పరిశీలించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ అధికారులు కేసీకి 900 క్యూసెక్ల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని, అందులో సంతజూటూరు ప్రాంతంలోకి కుందూకు నీరు రావడంతో ఆ నీటిని నంద్యాల ప్రజల త్రాగునీటి అవసరాలకు తరలించే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్లో నంద్యాల ప్రజల త్రాగునీటి అవసరాలకు నీటి నిల్వలను చేపట్టడం జరిగిందని, ఈ నీటిని నంద్యాలకు తరలించేందుకు ఎమ్మెల్యే ముందస్తుగా సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న కాలంలో నంద్యాల ప్రజలకు నీటి సమస్య లేకుండా వచ్చే ఆగస్ట్ నెల వరకు నీటి సమస్య తలెత్తదని తెలిపారు. నంద్యాల ప్రజలు త్రాగునీటి సమస్య ఉండదని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు.

వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రక్ష

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా పేద ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యానికి కవచంలాంటిదని వైఎస్ఆర్సిపి మండల నాయకులు నూనెపల్లె ఎల్లారెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని 80 బన్నూరు గ్రామంలో గ్రామ సచివాలయం నందు గ్రామ సర్పంచ్ హర్ష పోగు శ్యామలమ్మ వైయస్సార్ సిపి నాయకులు ఎల్లారెడ్డి ,ఎంపీపీ సువర్ణమ్మ నూతనంగా మంజూరైన వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే గతంలో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా కేవలం 5 లక్షల వరకు మాత్రం అందించే వారిని వారన్నారు. పేదల వైద్య ఖర్చులు దృష్టిలో పెట్టుకుని దీనిని రూ.25 లక్షల వరకు పెంచుతున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం చాలా సంతోషించదగ్గ విషయమని వారన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డును పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహన్, కార్యదర్శి సామేలు, వైయస్సార్ సిపి నాయకులు బాలిశ్వర్ గౌడ్, తెలుగుసాంబా,రాజేష్ ,పుల్లయ్య గౌడ్,అంజి, శ్రీను,సామెలు,తెలుగు శ్రీను, మల్లేపోగు రాజు,అర్షపోగు జనార్ధన్, ఆశ వర్కర్లు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించండి- జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు

విశాలాంధ్ర - నంద్యాల: రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సజావుగా, సమర్థవంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు దఫ దఫాలుగా ఇస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో సంపూర్ణ అవగాహన పొంది ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్లు, సెక్టోరియల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నంద్యాల ఆత్మకూరు డోన్ ఆర్డీవోలు తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను ఉల్లంఘించకుండా తు.చ తప్పక అమలుపరుస్తూ రాబోయే ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ఎలాంటి మినహాయింపులు ఉండవని.... అధికారులకు అప్పగించిన పనుల్లో ఏమాత్రం అలక్ష్యం చేసినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గరనుంచీ సిబ్బంది అంతా భారత ఎన్నికల సంఘం ఆధీనంలోనే పనిచేస్తారని తెలిపారు. ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా ప్రశాంత ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. హ్యాండ్ బుక్, మాన్యువల్ లో సూచించిన అంశాలను క్షుణ్ణంగా ఆకలింపు చేసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు నిర్వర్తించాల్సిన పనులపై శ్రద్ధ పెట్టడంతో పాటు ప్రధానంగా ఈవీఎం, వివి ప్యాట్స్, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ ల పనితీరు, మాక్ పోలింగ్, ఓటర్ల జాబితా తదితర పనుల నిర్వహణకు పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా తెలుసుకుని సంసిద్ధులై ఉండాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం ఇవ్వాల్సిన రిపోర్టులపై అవగాహన పొంది ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 యాప్స్ పై అవగాహన పొంది ఉండాలన్నారు. ప్రధానంగా సి విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, సాక్ష్యం, ఓటర్ టర్న్ అవుట్, నో యువర్ కాండిడేట్, ఓటర్ పోర్టల్ తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలుసుకుని ఉండాలన్నారు.

టీడీపీ టికెట్ ఇస్తే గెలుపు నాదే

విశాలాంధ్ర- హెరాళగుంద : రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే గెలుపు తనదేనని ఎల్లార్తి ప్రజాసేవకుడు టీడీపీ సీనియర్ నాయకుడు మల్లికార్జున పేర్కొన్నారు. కోకిలతోటలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాలు పర్యటన సమయంలో ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. టీడీపీకి ప్రజల నుండి విశేష ఆదరణ చూపిస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పార్టీ టికెట్ టీడీపీ నుంచి ఇస్తే ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బోయ వాల్మీకి హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు వాల్మీకి అర్జున్, టీడీపీ సీనియర్ నాయకుడు తిమ్మప్ప, మహబూబ్ బాష పాల్గొన్నారు.

సుప్రీమ్ పైపులు ఫిట్టింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు మండలంలోని న్యూ యమ్

కె ట్రెడర్స్ షాహిన్ ఖాన్ ఆధ్వర్యంలో ప్లంబర్స్ కి సుప్రీమ్ కంపెనీ వారిచే అవగాహన కల్పించడం జరిగింది ప్రతి ప్లంబర్ కూడా పని చేసే ముందర ఆ యొక్క వస్తువు గురుంచి అవగాహనా తప్పని సరి వాటిని ఎక్కడ ఎలా ఫిటింగ్ చేయాలి అనేది తప్పనిసరిగా తెలిచి ఉండాలి అని మానిటర్ ద్వారా డిస్ప్లేలో చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో యస్ కె అస్లాం, రవి కిరణ్, నరసింహ ప్లంబర్స్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటి పరిధిలోని ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి ప్రసన్న లక్ష్మి తనిఖీ చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటాపురం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి పాదయాత్రగా శ్రీశైలం వెళ్తున్న భక్తులకు వైద్య ఆరోగ్య శాఖ తరపున అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం 10 గంటల లోపల, సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే పాదయాత్రను కొనసాగించాలని, తమ వెంట తప్పనిసరిగా సురక్షిత మంచి నీటిని తీసుకొని వెళ్ళాలని, తలపై టోపీ లేదా టవల్ ధరించాలని సూచించారు. అవసరమైన వారికి తప్పక ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లను ఇవ్వాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్య శిబిరాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో డి ఐ ఓ (డిస్ట్రిక్ట్ ఇమ్యూనిసషన్ ఆఫీసర్) డా.ప్రసన్న లక్ష్మి , బైర్లూటి వైద్యాధికారులు డా.గోపాల్, డా.పవన్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి ఫాతిమా, యశోద లు, ఆరోగ్య కార్యకర్తలు మహేశ్వరి, శారదమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.